# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం. 15/2018

తేది. 13-11-2018

## దీపావళి మరియు ఎన్.ఎఫ్.పి.టి.ఇ/ ఎన్.ఎఫ్.టి.ఇ. ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో...

**డియర్ కామ్రేడ్స్,**

నాల్గవ సర్కిల్ కార్యవర్గ సమావేశాలు తేది. 08-07-2018న పటటన్‌చెర్వు పట్టణములో జరిగినవి. వాటిని నిర్వహించుటకు సహకరించిన జిల్లా కార్యదర్శి, పటన్ చెర్వు కార్మికులు మరియు జిల్లా కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

I. ఎన్.ఎఫ్.పి.టి.ఇ/ఎన్.ఎఫ్.టి.ఇ. తేది. 24-11-2018 నాటికి 64 సం॥లు పూర్తి చేసుకొనుచున్నది. శ్రీ జగజీవన్‌రామ్ మరియు శ్రీ రఫీ కిద్వాయి గార్ల కృషి ఫలితంగా యు.పి.టి.డబ్ల్యు.లో వున్న పి & టి. 24-11-1954న ఎన్.ఎఫ్.పి.టి.ఇ. గా ఆవిర్భవించినది. అప్పుడు ఎన్.ఎఫ్.పి.టి.ఇ.లో తొమ్మిది యూనియన్లుండేవి. కా॥ దాల్వి మరియు కా॥ దాదాఘోష్‌లు అధ్యక్ష, కార్యదర్శులుగా నియమితులయ్యారు. దీనిలో కా॥ కె.జి. బోస్ మరియు కా॥ కె. రామమూర్తి గార్ల కృషి మరువలేనిది. వీరు పి & టి మూమెంట్‌కు వన్నె తెచ్చారు. 1960లో సెకండ్ పే కమీషన్ గురించి జరిగిన సమ్మెలో ఎన్.ఎఫ్.పి.టి.ఇ. కి సెక్రటరీ జనరల్‌గా వున్న కా॥ పి.ఎస్.ఆర్. ఆంజనేయులు గారికి బేడీలు వేసి జైల్లో పెట్టారు. ఆ సందర్భంలో కొన్ని వేల మంది ఉద్యోగులను అరెస్టు చేస్తూ, సస్పెండ్ కూడా చేశారు. అది కాకుండా ఎన్.ఎఫ్.పి.టి.ఇ.కి గుర్తింపును రద్దు చేశారు. ఆ సందర్భంలో కా॥ ఓం ప్రకాశ్ గుప్తా గారు ఆమరణ నిరాహార దీక్షలోవెళ్ళి ఎన్.ఎఫ్.పి.టి.ఇ.కి గుర్తింపు తెచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 19 సెప్టెంబర్ 1968లో ఒక రోజు దేశ వ్యాప్త సమ్మె చేశారు. కా॥ జ్ఞానయ్య గారు ఎన్.ఎఫ్.పి.టి.ఇ.కి సెక్రటరీ జరనల్‌గా ఉన్నారు. వీరు మరియు కా॥ ఓ.పి. గుప్తా గారు ఈ సమ్మెలో పి & టి. తరపున ప్రధాన పాత్ర పోషించారు. ఆ సందర్భంలో ఎన్.ఎఫ్.పి.టి.ఇ.కి మరల గుర్తింపు రద్దు అయ్యింది. కానీ కా॥ ఓ.పి. గుప్తా మరియు కా॥ జ్ఞానయ్య గార్లు ఆమరణ నిరాహారదీక్షలో వెళ్ళి గుర్తింపును పునరుద్ధరించారు. ఆ సందర్భంలో ప్రభుత్వము ఎఫ్.ఎన్.పి.టి.ఓ. ను ఏర్పాటు చేసింది. ఆ తరువాత బెంగుళూరులో జరిగిన ఫెడరల్ కౌన్సిల్‌లో కా॥ ఓం ప్రకాశ్ గుప్తాగారు సెక్రటరీ జనరల్ గా ఎన్నికైనారు.

ప్రభుత్వము 1985లో పి & టిని పోస్టల్ మరియు టెలికంగా విభజించింది. అంటే యూనియన్లు కూడా ఎన్.ఎఫ్.టి.ఇ. మరియు ఎన్.ఎఫ్.పి.ఇ.గా విడిపోయాయి. కా॥ ఓ.పి. గుప్తా, కా॥ చంద్రశేఖర్, కా॥ జగన్ గార్ల కృషి ఫలితంగా వేలాదిగా ఉన్న క్యాజువల్ మజ్దూర్లు రెగ్యులర్ అయ్యారు. ఆర్.టి.పి. వారు కూడా రెగ్యులర్ అయ్యారు ఆ తరువాత టైం బౌండ్ ప్రమోషన్లు, బోనస్ కూడా సాధించుకున్నాము. మన పోరాటాలను అడ్డుకోవడానికి చాలా ప్రయత్నాలు ప్రభుత్వం చేసింది. దాన్ని దృష్టిలోనుంచుకొని అప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్.ను 01-10-2000 న ఏర్పాటు చేసింది. దీనిలో యూనియన్ల పాత్ర లేదు, గుర్తించాలి. అయినా కా॥ ఓ.పి. గుప్తా గారు ఎఫ్ఎన్.పి.టి.ఓ., బి.టి.ఇ.ఎఫ్.లతో కలిసి కార్పోరేషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేశారు. అప్పుడు సుప్రీం కోర్టు కలుగజేసుకొని ఇలా తెలియజేసింది. "కార్పోరేషన్ చేయటం విధాన నిర్ణయం ఇది పార్లమెంటులో నిర్ణయించబడినది. దీనివల్ల మీకు కలిగే నష్టం ఏమిటీ అని అడిగింది". కా॥ ఓ.పి. గుప్తాగారు తనదైన శైలిలో కార్పోరేషన్‌లోకి వచ్చే వారికి ప్రభుత్వ పెన్షన్, ఉద్యోగ భద్రత, కంపెనీ బోగోగులను సాధించారు. ప్రస్తుతం దేశంలోనున్న పి.ఎస్.యు.లలో గవర్నమెంటు పెన్షన్ లేదు. కానీ బి.ఎస్.ఎన్.ఎల్.లో డి.ఒ.టి.

నుండి చేరిన వారికి కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా నుండి పెన్షన్ వస్తుంది. ఇది మరువలేనిది. ఆచరణ సాధ్యం కానిది కూడా సాధించుట కా॥ ఓ.పి. గుప్తా గారి ప్రతిభకు నిదర్శనము. మరొక సారి మీకందరికీ ఎన్.ఎఫ్.పి.టి.ఇ. ఆవిర్భావ దిన సందర్భంగా విప్లవాభివందనములు తెలియచేస్తున్నాను.

II. **కేంద్ర యూనియన్ కార్యవర్గ సమావేశము -** కేంద్ర యూనియన్ కార్యవర్గ సమావేశములు తేది. 24-10-2018 మరియు 25-10-2018న హరిద్వార్ పట్టణములో కా॥ ఇస్లాం అహ్మద్ గారి అధ్యక్షతన జరిగినవి. యు.పి. (వెస్ట్) మరియు ఉత్తరాఖాండ్ రాష్ట్రాల కార్యదర్శులు చాలా హుందాగా నిర్వహించారు. వారికి కృతజ్ఞతలు. దేశంలో 36 సర్కిళ్ళకు గాను 30 మంది సర్కిల్ కార్యదర్శులు హాజరైనారు. మన రాష్ట్రం నుండి సర్కిల్ అధ్యక్షులు, కార్యదర్శి మరియు ప్రత్యేక ఆహ్వానితులతో పాటు హైదరాబాద్ నుండి 8 మంది సభ్యులు హాజరైనారు. ముఖ్యంగా ఈ సమావేశంలో ఆర్గనైజేషన్‌ను బలోపేతం చేయుట గూర్చి, 3వ వేతన సవరణ సాధించుటకు చేయాల్సిన కృషి, కొత్త ప్రమోషన్ పాలసీపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. కా॥ సి.సింగ్ ప్రధాన కార్యదర్శి తనదైన శైలిలో అన్ని విషయాలు వివరిస్తూ వరంగల్ సి.జి.ఎం. గారి పక్షపాత దోరణిని ఎండగట్టారు. సుదీర్ఘ చర్చ తర్వాత పే రివిజన్, న్యూ ప్రమోషన్ పాలసీ, మల్టీ టాస్క్‌క్యాడర్స్, డిపార్టుమెంటల్ ఎగ్జామినేషన్స్, పి.ఎల్.ఐ. (బోనస్), ఔట్ సోర్సింగ్ ఆఫ్ బి.టి.ఎస్., అప్ గ్రేడేషన్ ఆఫ్ సీనియర్ అకౌంటెంట్స్, రిలాగ్జేషన్ ఇన్ ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్స్, అనవసరపు ఖర్చులు తగ్గించుట, మెడికల్ బిల్స్ పే చేయుటలో జాప్యము, మిగిలియున్న క్యాజువల్/టి.ఎస్.ఎం.లను రెగ్యులర్ చేయుట, టర్మ్ ఇన్సూరెన్స్, బి.ఎస్.ఎన్.ఎల్.లో కొత్తగా చేరిన వారి పెన్షన్ కాంట్రిబ్యూషన్ పెంచుట మరియు క్యాజువల్ కాంట్రాక్టు మజ్దూరులకు సకాలంలో వేజెస్ పే చేయుటపై తీర్మానాలు చేయుట జరిగినది. సభ రెండో రోజున శ్రీ ఎ.ఎం. గుప్తా జి.ఎం.(ఎస్.ఆర్) గారు కార్పోరేట్ ఆఫీసు నుండి వచ్చి ప్రసంగించారు. వారు 3వ పి.ఆర్.సి. గురించి మాట్లాడుతూ అది తొందరలో పరిష్కారం అవుతుందని సూచనా ప్రాయంగా తెలియజేశారు. బి.ఎస్.ఎన్.ఎల్. కంపెనీని కాపాడుట మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్.ఎఫ్.టి.ఇ. నాయకులు వాస్తవాలపై తమ అభిప్రాయాలు తెలియజేస్తారని మరియు మంచి సలహాలు కూడా ఇస్తారని తెలియజేశారు.

III. **నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము-** తేది. 14-10-2018న కా॥ వెంకట్ గౌడ్ గారి అధ్యక్షతన రిక్రియేషన్ క్లబ్‌లో జరిగినది. జిల్లాలోని అన్ని బ్రాంచీల నుండి ప్రతినిధులు హాజరైనారు. కా॥ మస్తాన్ వలి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న పరిస్థితులపై వివరించినారు. సర్కిల్ కార్యదర్శితో పాటు కా॥పంచాక్షరీ సర్కిల్ ఉపాధ్యక్షులు హాజరై ప్రసంగించారు. ముఖ్యంగా ఫీల్డ్‌లో జరుగుచున్న పరిస్థితులపై క్షుణ్ణంగా చర్చించడం జరిగినది. వేల కోట్లు ఖర్చుపెట్టి తెచ్చిన ఎన్.జి.ఎన్. ఎక్యుప్‌మెంట్ నిరుపయోగంగా ఉన్నదని కొందరు సభ్యులు తెలియజేశారు. కా॥ మస్తాన్ వలీ సభ్యుల సమస్యలపై వివరణ ఇస్తూ అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

IV. జూనియర్ టెలికం ఆఫీసర్ 50% డిపార్టుమెంటల్ కోటా పరీక్ష 20-1-2019న జరుగును. తేది. 31-3-2018 నాటికి 2016-17, 2017-18 సం॥ల ఖాళీలు లెక్కలోనికి తీసుకుంటారు. అప్లికేషన్లు తేది. 16-11-2018 నుండి రిజిష్టరు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చివరి తేది. 20-12-2018 ఈ పరీక్ష ఆన్ లైన్‌లో జరుగును.

V. **3వ పి.ఆర్.సి. / వేజ్ రివిజన్‌పై పరిస్థితి -** తేది. 02-11-2018న అన్ని యూనియన్ల ప్రధాన కార్యదర్శులు డి.ఒ.టి. సెక్రటరీ గారితో సమావేశమైనారు. దానిలో 5 సమస్యలపై గంటన్నర పాటు జర్చలు జరిగినవి. దానిలో ముఖ్యంగా పి.ఆర్.సి.పై క్షుణ్ణంగా చర్చ జరిగింది. ఎగ్జిక్యూటీవ్‌ల పి.ఆర్.సి. గత సంవత్సరము బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డులో 15% ఫిట్‌మెంట్‌తో పే-రివిజన్‌కు అనుమతి ఇస్తూ, డి.ఓ.టి.కి పంపించినది. ఇప్పుడు దీనిపై కదలిక మొదలైనది. ఎందుకంటే 16-10-2018న అన్ని యూనియన్లు సమ్మె నోటీసు ఇచ్చినారు. దానికి కారణం తేది. 24-02-2018న గౌ॥ మంత్రి వర్యులు మనకిచ్చిన వాగ్దానాలు గత 8 నెలల్లో కార్యరూపందాల్చలేదని నోటీసు ద్వారా తెలిపి, తేది. 29-10-2018న ప్రెస్ మీట్, తేది. 30-10-2018న ఒక రోజు దర్నా చేయుడం జరిగింది. తరువాత చర్చలకు డాట్ సెక్రటరీ గారు పిలిచారు. అప్పుడు పైన తెలియజేసిన విధంగా ఎగ్జిక్యూటీవ్‌ల పి.ఆర్.సి.పై కొన్ని ఆక్షేపణలున్నాయని చెబుతూ సి.ఎం.డి. బి.ఎస్.ఎన్.ఎల్.ను వాటికి సమాధానములను వారం రోజులలోపు ఇవ్వాలని తెలియజేశారు. అదే విధంగా నాన్ ఎగ్జిక్యూటీల వేజ్ రివిజన్‌ను ప్రస్తావిస్తూ, దానిపై వివరాలు సి.ఎం.డి. మరియు డైరెక్టర్ (హెచ్.ఆర్.)లను అడిగినారు. దానికి వారు హెచ్.ఆర్.ఎ. సమస్యపై ఆగియున్నదని

చెప్పారు. వెంటనే డి.ఓ.టి. సెక్రటరీ గారు స్పందిస్తూ, హెచ్.ఆర్.ఎ. పై వివరాలు యూనియన్ల నుండి తీసుకొని మన అభిప్రాయము సరియైనదిగానే యున్నదని చెబుతూ నాన్ ఎగ్జిక్యూటీవ్‌ల వేజ్ రివిజన్‌లపై అగ్రిమెంట్ తొందరగా పూర్తి చేసి బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు అప్రూవ్‌తో డి.ఓ.టి.కి పంపించాలని బి.ఎస్.ఎన్.ఎల్. అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమము 15 రోజులలో పూర్తి చేయాలని కూడా గట్టిగా తెలియజేశారు. లోకసభ ఎన్నికలు తొందరలో రావచ్చనే సంకేతం ఉన్నదని మన నాయకులు డి.ఒ.టి. సెక్రటరీ గారికి చెప్పగా దానికి ఆమె స్పందిస్తూ ఈ ప్రక్రియను తొందరగా ముగించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. మంచి జరుగుతుందని ఆశిద్దాం, ఏది మైనా 14-11-2018న ర్యాలీలు నిర్వహించిన తర్వాత తదుపరి కార్యక్రమము తెలియజేయగలరు. చర్చలలో డి.ఒ.టి. సెక్రటరీ గారికి నెగెటీవ్ ఆలోచన లేదని తెలిసింది. అపర్‌డేబులిటీ క్లాజు అడ్డంకిగా రాకుండా మంత్రిగారితో మాట్లాడి క్యాబినేట్ లో మినహాయింపు తేవడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మంత్రిగారితో చర్చల సారాంశం కూడా చెపుతానని అప్పుడు యూనియన్ నాయకులను కూడా పిలుస్తానని సూచనా ప్రాయంగా తెలిపారు. డి.ఒ.టి. సెక్రటరీ గారు కంపెనీ పరిస్థితిని వేజ్ రివిజన్‌తో ప్రస్తుతము ముడిపెట్టలేదు. కానీ డి.ఒ.టి. నుండి బి.ఎస్.ఎన్.ఎల్.కు రావలసిన డబ్బు వివరాలు తీసుకున్నారు. దీనిపై సంబంధిత అధికారులతో చర్చించి, న్యాయం చేస్తామని చెప్పారు. మిగితా సమస్యలైన పెన్షన్ రివిజన్, పెన్షన్ కంట్రిబ్యూషన్ ఆన్ యాక్చువల్ బేసిక్ మరియు 4జి స్పెక్ట్రమ్‌ల గూర్చి చాలా సానుకూలత వ్యక్తం చేశారు. వాటిపై తగు చర్యలను, డి.ఒ.టి.. / బి.ఎస్.ఎన్.ఎల్. అధికారులకు సవివరమైన ఆదేశాలిచ్చారు. ఇది మంచి పరిణామము. పెన్షన్ కంట్రిబ్యూషన్ యాక్చువల్ బేసిక్ పై కాకుండా మాగ్జిమమ్‌పై పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను బి.ఎస్.ఎన్.ఎల్, డి.ఒ.టి.కి 2009 నుండి పే చేస్తుంది. అంతే బి.ఎస్.ఎన్.ఎల్. 4000/-ల కోట్లకు పైగా డబ్బును అధనంగా డి.ఒ.టి.కి పే చేసింది. డి.ఒ.టి. నుండి బి.ఎస్.ఎన్.ఎల్.కు రావలసిన డబ్బు వివరాలు డైరెక్టరు గారు డి.ఒ.టి. సెక్రటరీ గారికి ఇచ్చారు. అవి వస్తే వేజ్ రివిజన్ చాలా సులభం కాగలదు. పై పరిణామాలు జరుగుటకు మన ఐక్య పోరాటాలే నిదర్శనం. కావున ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేస్తున్న మీ అందరికీ విప్లవాభివందనములు. ఈ సమావేశంలో తేది. 01-10-2000 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారి పెన్షన్ కంట్రిబ్యూషన్‌పై కూడా చర్చ లేవనెత్తగా సి.ఎం.డి. బిఎస్.ఎన్.ఎల్. గారు కలుగజేసుకొని దానిని తాను పరిష్కరిస్తానని చెప్పారు. ( గమనిక - ఈ సర్క్యులర్ వ్రాసే నాటి పరిస్థితి).

VI. టవర్ కార్పోరేషన్ గూర్చి కోర్టులో నున్న కేసుపై విచారణ 31-01-2019కి వాయిదా పడింది. ఈ మధ్యలో బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ బి.టి.ఎస్.ల మేయింటినెన్స్ గూర్చి 10 సం॥ల వ్యవధితో ప్రైవేట్ వారికి ధారాదత్తం చేసింది. ఈ చర్యల వల్ల బి.ఎస్.ఎన్.ఎల్.కు లాభం జరుగుతుందని సూచిస్తున్నారు. కానీ ఈ చర్యను ఎన్.ఎఫ్.టి.ఇ. తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేసింది.

VII. వరంగల్ జిల్లా పి.జి.ఎం. గారు ట్రాన్సఫర్ల గూర్చి ఈ రోజు వరకు సి.జి.ఎం. గారికి ఇచ్చిన హామీని అమలు చేయక ఎన్.ఎఫ్.టి.ఇ. కార్మికులను బాధపెడుతున్నారు. దీనికి ఏదో సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. దీనిని పై అధికారుల దృష్టికి తెచ్చాం. కావున తదుపరి చర్యను తెలియజేయాలని కోరుచున్నాను.

VIII. క్యాజువల్ మజ్దూర్‌లకు 7వ సి.పి.సి. ప్రకారము వేజెస్ పెంచాలని కేంద్ర యూనియన్ పై అధికారులతో చర్చిస్తున్నారు. రాబోయే నేషనల్ కౌన్సిల్‌లో చర్చించి పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు.

*వందనములతో...*

భవదీయుడు

ఎ.రాజ

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి, తెలంగాణ సర్కిల్

హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యకత - వర్ధిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**